క్లుప్తంగా

సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం

ముషీరాబాద్: సీఐటీయూ ప్రజలు, కార్మికుల పక్షాన పోరాటం చేస్తుందని నగర కార్యదర్శి ఎం.వెంకటేష్ అన్నారు. సీఐటీయూ 53వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సెంట్రల్ సిటీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ, సభను నిర్వహించారు. ముఖ్య అతిథులుగా నగర అధ్యక్షులు జె.కుమారస్వామి, నగర కార్యదర్శి వెంకటేష్‌లు హాజరై జెండాను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ.. సీఐటీయూ 1970లో ఏర్పడినప్పటి నుంచి కార్మికుల ఐక్యత హక్కులే లక్ష్యంగా పని చేస్తోందన్నారు. అనేక పోరాటాలు ఉద్యమాల ఫలితంగా కార్మికులకు కనీస హక్కులు లభించాయన్నారు. నగర కోశాధికారి ఆర్.వాణి, సీఐటీయూ సెంట్రల్ సిటీ కమిటీ ఉపాధ్యక్షుడు కామేష్‌బాబు, నగర సహాయ కార్యదర్శి శ్యామలీల, మున్సిపల్ యూనియన్ నగర అధ్యక్షులు రేణుక, నగర కమిటీ సభ్యులు జహంగీర్, బాబు, శారదా తదితరులున్నారు.

సోయం బాపురావుపై చర్యలు తీసుకోవాలి

కాచిగూడ: క్రిస్టియన్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎంపీ సోయంబాపురావుపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ (ఏఐసీఎఫ్) జాతీయ అధ్యక్షుడు విజయరాజు, తెలంగాణ రాష్ట్ర కో– ఆర్డినేటర్ ఏకే గిడియోనుబాబు, యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇసాక్ పాల్ డిమాండ్ చేశారు. మంగళవారం నారాయణగూడలో వారు మాట్లాడుతూ.. ఆదిలాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో 'ఎంపీ సోయంబాపురావు క్రిస్టియన్లపై బుల్లెట్లు దించుతామని హెచ్చరిస్తూ.. ప్రసంగించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు'. మతం వ్యక్తిగత అభిప్రాయమని ఈ విషయంలో ఎంపీ జోక్యం చేసుకుంటూ.. క్రిస్టియన్ల పట్ల అవమానకరంగా మాట్లాడటాన్ని వారు తప్పుబట్టారు. ఈ విషయంపై పార్లమెంట్ స్పీకర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఆయన క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో రాష్ట్ర, దేశ వ్యాప్తంగా సోయం బాపురావుకు వ్యతిరేకంగా నిరసన, ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

'పొగాకుతో యువత జీవితం మసి'

చిక్కడపల్లి: పొగాకుతో యువత జీవితం మసిబారుతుందని ప్రోగెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఇండియా అధ్యక్షురాలు హిప్నో పద్మాకమలాకర్ అన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నవభారత లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం అశోక్‌నగర్‌లోని హిప్నో కమలా కర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్‌లో సదస్సు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ సైకాలజిస్ట్స్ సంఘం ప్రధాన కార్యదర్శి రమేష్‌కుమార్, సైన్స్ టీచర్ సురేష్‌కుమార్, స్వరూపరాణి, కృష్ణవేణి విద్యార్థులు పాల్గొన్నారు. పొగాకులోని విషపదార్థాలు రోగనిరోధక వ్యవస్థను బలహీనం చేస్తాయని ఆడవారిలో పొగతాగే అలవాటు బాగా పెరుగుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోగ్యంగా ఉంటేనే సమాజం బాగుపడుతుందన్నారు.


మహాపండితులు దివాకర్ల వెంకట అవధాని


మాట్లాడుతున్న మురళి, జనార్దనమూర్తి,శ్రీనివాస్‌గుప్తా

చిక్కడపల్లి: మహాపండితులు దివాకర్ల వెంకట అవధాని అని సమాచార హక్కు చట్టం విశ్రాంత ముఖ్య సంచాలకులు బుద్ధ మురళి అన్నారు. త్యాగరాయగానసభ ఆధ్వర్యంలో మంగళవారం పరిశోధకులు విమర్శకులు ఆచార్య దివాకర్ల వెంకట అవధాని జయంతి సమావేశం గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన మాట్లాడుతూ.. భువన విజయం వంటి సాహితీరూపకర్తగా సంస్కృతాంధ్రభాషలపై సాధికారత గల గొప్పవ్యక్తి వెంకట అవధాని అన్నారు. సినారె, జీవీ సుబ్రహ్మణ్యం వంటివారు ఆయన శిష్యులేనన్నారు. పర్యాటక అభివృద్ధి సంస్థ పూర్వ చైర్మన్ శ్రీనివాస్‌గుప్తా, పొత్తూరి సుబ్బారావు, వెంకట్‌రెడ్డి, గీతాదేవి పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

కాచిగూడ: దేశ ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ పిలుపునిచ్చారు. మంగళవారం బర్కత్‌పురలోని పార్టీ నగర కార్యాలయంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతంరావు అధ్యక్షతన పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జన సంపర్క్ అభియాన్ పేరిట మోదీ పాలన 9 ఏళ్ల వేడుకలను నిర్వహిస్తున్నామన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లి వారిని చైతన్యం చేయ్యాల్సిన అవసరం ఉందన్నారు. దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా నరేంద్రమోదీ పాలన కొనసాగుతుందన్నారు. బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు కె.గీతామూర్తి. చింతల రాంచంద్రారెడ్డి, వెంకట్‌రెడ్డి, కేశబోయిన శ్రీధర్, సూర్యప్రకాష్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ కె.లక్ష్మణ్

ప్రైవేటు పాఠశాలలతో జాగ్రత్త!

గుర్తింపు లేకుండా పుట్టగొడుగుల్లా ప్రైవేట్ పాఠశాలలు పుట్టుకొస్తున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొద్దిరోజుల్లో కొత్త విద్యాసంవత్సరం ప్రారంభంకానున్న నేపథ్యంలో ప్రభుత్వ గుర్తింపును విస్మరిస్తూ.. గల్లీల్లో పాఠశాలలను నెలకొల్పుతున్నారని స్థానికులు వాపోతున్నారు. పట్టించుకోవాల్సిన విద్యాశాఖ అధికారులు చోద్యం చూస్తున్నారని దీంతో మధ్యతరగతి విద్యార్థులు తీవ్రంగా నష్టపోవాల్సిన పరిస్థితులు తలెత్తుతున్నాయని విమర్శలున్నాయి.



జిల్లా విద్యాశాఖ కార్యాలయం

- అంబర్‌పేట్‌లో వెలుస్తున్న గుర్తింపులేని పాఠశాలలు
- విద్యాసంవత్సరం ప్రారంభంకావడంతో వ్యాపారానికి తెరలేపుతున్న వైనం
- క్షేత్రస్థాయిలో విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ కరువు

అంబర్‌పేట: నియోజకవర్గ వ్యాప్తంగా ఈ ఏడాది పలు కొత్త పాఠశాలు వెలిశాయి. ఇప్పటికే విద్యార్థులకు అడ్మిషన్లు సైతం ప్రారంభించినట్టు సమాచారం. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి ప్రభుత్వం నుంచి గుర్తింపులేని పాఠశాలలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రైమరీ అనుమతితో హైస్కూల్ వరకు...

- కొంతమంది ప్లే స్కూల్, ప్రైమరి వరకు ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకుని హైస్కూల్ వరకు అనుమతులు ఉన్నట్లు ప్రకటించుకుంటున్నారని వినికిడి. ఉన్నత తరగతుల్లో సైతం అడ్మిషన్లు ఇస్తున్నారని ఆకర్షణీయమైన ప్రకటనలు ఇస్తూ.. పేద, మధ్యతరగతి తల్లిదండ్రులు, విద్యార్థులను మోసం చేస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.
- కనీస వసతులు లేకుండా గల్లీల్లో ప్రైవేటు పాఠశాలలను ప్రారంభించి వ్యాపారం చేస్తున్నారనే ఆరోపణలున్నాయి.

విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ కరువు..

- నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో విద్యాసంస్థలను తనిఖీలు చేయాల్సిన విద్యాశాఖ అధికారులు ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారు. కేవలం ప్రభుత్వపాఠశాలల్లో జరిగే బోధనాంశాలు, పాఠశాలల్లో జరిగే కార్యక్రమాలపైనే దృష్టి పెడుతున్నారు. ప్రైవేటు పాఠశాలకు అనుమతులు ఉన్నాయా..? లేదా.. విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి చేయాల్సిన తనిఖీలు చేయడం లేదని స్థానికులు చెబుతున్నారు.

చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

ప్రభుత్వ అనుమతులు లేకుండా పాఠశాలలు నెలకొల్పితే చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. ఇటీవల రెండు పాఠశాలలకు నోటీసులు జారీ చేశాం. ప్రభుత్వ గుర్తింపు లేకుండా పాఠశాలలను నెలకొల్పితే చర్యలు తప్పవు. తల్లిదండ్రులు సైతం ప్రకటనలు చూసి మోసపోకుండా అన్ని అనుమతులు చూసుకుని విద్యార్థులను చేర్పించాలి.
– డిప్యూటీ డీఈఓ. విజయలక్ష్మి

బోనాల వేడుకలకు చేయూతనివ్వాలని మంత్రికి వినతి

అంబర్‌పేట: నియోజకవర్గంలో బోనాల వేడుకలకు చేయూతనివ్వాలని అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ప్రతినిధులు మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన కార్యాలయంలో కలిసి అంబర్‌పేట్ మహంకాళి ఆలయానికి నిధులు, ఆలయ పరిసరాల్లో వర్షపునీటి సమస్య, రోడ్లు, డ్రైనేజీ తదితర సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఫ్లైఓవర్ పనులతో మౌళిక సమస్యలు తలెత్తుతున్నాయని చొరవ తీసుకుని పరిష్కారానికి కృషి చేయాలన్నారు. మాజీ కార్పొరేటర్ జ్ఞానేశ్వర్‌గౌడ్ కె.దుర్గాప్రసాద్‌రెడ్డి, లక్ష్మణ్‌గౌడ్, గిరిధర్‌గౌడ్ దేవస్థానసేవాసమితి ప్రతినిధులు శంకర్‌గౌడ్, రంగంపల్లి రాజు, మల్లికార్జున్‌గౌడ్, సుధాకర్, శ్రీధర్‌గౌడ్, కిశోర్ తదితరులున్నారు.


మంత్రి తలసానితో దేవస్థాన సేవా సమితి ప్రతినిధులు

తాగునీటి పైప్‌లైన్ వ్యవస్థ ఆధునీకరణకు కృషి


తాగునీటి పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డి

అంబర్‌పేట: నియోజకవర్గంలో దశలవారీగా తాగునీటి పైప్‌లైన్ వ్యవస్థను అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తెలిపారు. మంగళవారం బాగ్‌అంబర్‌పేట్ డివిజన్ దయానంద్‌నగర్‌లో రూ.6.50 లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటు చేయనున్న తాగునీటి పైప్‌లైన్ పనులను స్థానిక కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి ఇంటికి తాగునీరు అందించడమే ధ్యేయంగా పైప్‌లైన్ వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. జలమండలి అధికారులు, బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బీసీల పక్షపాతి సీఎం కేసీఆర్


మాట్లాడుతున్న దుండ్ర కుమారస్వామి

కాచిగూడ: సీఎం కేసీఆర్ అన్ని కులాలకు సమ ప్రాధాన్యం ఇస్తున్నారని జాతీయ బీసీదళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి అన్నారు. జాతీయ బీసీదళ్ నగర అధ్యక్షుడు బాల రాజేష్‌యాదవ్ అధ్యక్షతన బీసీ ప్రతినిధుల సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ఇప్పటికే ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని ప్రస్తుతం అన్ని వృత్తి కులాలకు రూ.లక్ష ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించడం గొప్ప విషయమన్నారు. బీసీలపై సీఎం కేసీఆర్ చూపుతున్న ప్రత్యేక శ్రద్ధకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన వృత్తికులాల వారికి కుటుంబానికి రూ.లక్ష చొప్పున ఆర్థిక చేయూత అందించడానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఉన్నతమైందని కొనియాడారు. రాజేష్‌యాదవ్, రమణ, బాలకృష్ణ యాదవ్, సత్యనారాయణ, ఈసప్ప, నారాయణరాజు, నాగేంద్రప్ప, లక్ష్మణ్‌రావు, సాంబమూర్తి, పోలయ్య, బ్రహ్మం, శ్రీరంగం, రంగనాయకులు, రామసుబ్బయ్య, బాలకృష్ణ తదితరులున్నారు.

డివిజన్‌లో నీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు


బస్తీ దవాఖానాను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

కవాడిగూడ: డివిజన్‌లో డ్రైనేజీ, తాగునీటి సమస్యలు తలెత్తకుండా సత్వర చర్యలు తీసుకుంటున్నామని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. ఈ మేరకు మంగళవారం భోలక్‌పూర్ డివిజన్‌లోని ఇందిరానగర్ మొదటి వెంచర్‌లో జలమండలి జీఎం రామకృష్ణ, డీజీఎం కార్తిక్‌రెడ్డి, మేనేజర్ ప్రసాద్‌బాబులతో కలిసి పాదయాత్ర నిర్వహించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ.. ఇందిరాపార్కులో ఎలాంటి సమస్యలున్నా నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. బీఆర్ఎస్ భోలక్‌పూర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు మహ్మద్ అలీ, సీనియర్ నాయకులు రామారావు, జానేద్ బాగ్దాది, ఉపాధ్యక్షుడు శంకర్‌గౌడ్, నగర యువజన విభాగం నాయకుడు రవీంద్రకోక, ఉమాకాంత్‌ముదిరాజ్, మక్బూల్, రాజేష్, శివ, షబ్బీర్ అహ్మద్, ఆంజనేయులు, సలీం, నిజాం, మసి తదితరులున్నారు.

నీటి ఎద్దడి సమస్యను పరిష్కరించాలి

నల్లకుంట : శివానంద్‌నగర్ ఎగువ బస్తీలో నీటి ఎద్దడి అధికంగా ఉందని ఆ సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని బస్తీ అధ్యక్షుడు ఎం.భాస్కర్ యాదవ్ జలమండలి అధికారులను కోరారు. వాటర్ వర్క్స్ అడిక్‌మెట్ డీజీఎం సన్యాసిరావు, విజ్ఞానపురికాలనీ మేనేజర్ షాకీర్ పాషాతో కలిసి డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులను పర్యవేక్షించారు. బస్తీ అధ్యక్షుడు భాస్కర్‌యాదవ్, బస్తీ పెద్దలు క్రిష్ణ, బాలకృష్ణలు డీజీఎంను కలిసి తాగునీటి సమస్యను వివరించారు. గతంలో జలమండలి విజ్ఞానపురికాలనీ మేనేజర్‌కు వినతిపత్రం అంజేశామన్నారు. డ్రైనేజీ పైపులైన్ పనులు పూర్తయిన వెంటనే తాగునీటి సమస్య పరిష్కారానికి నూతన పైపులైన్‌ను వేయించాలని డీజీఎంను కోరారు. సానుకూలంగా స్పందించిన ఆయన ప్రతిపాదనలు పంపిస్తామన్నారు. వర్క్ ఇన్‌స్పెక్టర్ గురునాథ్, లైన్‌మెన్ జగన్ బస్తీ వాసులు పాల్గొన్నారు.

ప్రజల అభీష్టం మేరకే వార్డు కార్యాలయం తరలింపు

చిక్కడపల్లి: జవహర్‌నగర్ కమ్యూనిటీహాల్‌లో ఏర్పాటు చేసే గాంధీనగర్ డివిజన్ వార్డు కార్యాలయాన్ని స్థానిక ప్రజల అభీష్టం మేరకే మరో ప్రాంతానికి తరలిస్తామని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ పేర్కొన్నారు. డివిజన్‌లో మంగళవారం పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభానికి వచ్చిన ఎమ్మెల్యే ముఠాగోపాల్ దృష్టికి కమ్యూనిటీ హాల్ తరలింపును స్థానిక ప్రజలు వ్యతిరేకిస్తున్న అంశాన్ని తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే ప్రజల అభీష్టం మేరకే నిర్ణయం తీసుకున్నామన్నారు.

టీపీసీసీ ఎలక్షన్ కమిషన్ కో-ఆర్డినేషన్ సభ్యుడి నియామకం

కవాడిగూడ: కాంగ్రెస్ పార్టీ భోలక్‌పూర్ డివిజన్‌కు చెందిన సీనియర్ నాయకులు, జీహెచ్‌ఎంసీ ఫ్లోర్‌లీడర్ వాజీద్‌హుస్సేన్ టీపీసీసీ ఎలక్షన్ కమిషన్ కో–ఆర్డినేషన్ సభ్యుడిగా నియమితులయ్యారు. మంగళవారం టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆయనకు నియామకపత్రాన్ని అందజేశారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు.

జాతీయ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో హేమేశ్వరికి గోల్డ్ మెడల్



సాక్షి, సిటీబ్యూరో: రెండో జాతీయ మాస్టర్స్ వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో తెలంగాణ క్రీడాకారులు సత్తా చాటారు. ఇండియన్ మాస్టర్స్ వెయిట్ లిఫ్టింగ్ ఫెడరేషన్, తెలంగాణ మాస్టర్స్ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించిన ఈ పోటీల్లో తెలంగాణకు చెందిన హేమేశ్వరిదేవి స్వర్ణపతకం సాధించింది. 70 కేజీల బంగారం విభాగంలో హేమేశ్వరిదేవి 90 కేజీలు ఎత్తి మొదటి స్థానంలో నిలిచింది. దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాలకు చెందిన 170 మంది వెయిట్ లిఫ్టర్లు ఈ పోటీల్లో పాల్గొన్నారు. విజేతలకు ఇండియన్ మాస్టర్స్ వెయిట్ లిఫ్టింగ్ ఫెడరేషన్ చీఫ్ వీణాశెట్టి, తెలంగాణ మాస్టర్స్ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ సెక్రెటరీ శృతిరావు, ప్రెసిడెంట్ పీవీఆర్ నాయుడు, చీఫ్ ప్యాట్రన్ ప్రదీప్‌కుమార్, వైస్ ప్రెసిడెంట్ నాగరాజు, కృష్ణబాబులకు మెడల్స్‌ను అందజేశారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే పాదయాత్ర


స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

నల్లకుంట: దీర్ఘకాలంగా నెలకొన్న ప్రజాసమస్యలను తెలుసుకుని వాటికి శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టేందుకే నియోజకవర్గంలోని ఆయా బస్తీలు, కాలనీలలో పాదయాత్రలు చేపడుతున్నామని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. మంగళవారం నల్లకుంట డివిజన్ పరిధిలోని రత్నానగర్, సత్యనగర్‌లో ఎమ్మెల్యే కాలేరు జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా స్థానికులు కొన్ని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జలమండలి, జీహెచ్‌ఎంసీలోని ఆయా విభాగాల అధికారులను ఆదేశించారు.

ఎస్ఎస్ ఫ్లోరింగ్ పనులు ప్రారంభం


ఎమ్మెల్యే ముఠాగోపాల్, కార్పొరేటర్ పావనీవినయ్‌కుమార్

చిక్కడపల్లి: అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అధికారులను ఆదేశించారు. గాంధీనగర్ డివిజన్‌లోని బాపునగర్, అరుంధతీనగర్, సబర్మతీనగర్, వాల్మీకినగర్‌లో రూ. 10 లక్షలతో నిర్మించనున్న ఎస్ఎస్ ఫ్లోరింగ్ పనులు స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీవినయ్‌కుమార్‌తో కలిసి బాపునగర్ రాజరాజేశ్వరి ఆలయం వద్ద మంగళవారం ప్రారంభించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. 40 ఏళ్ల వరకు ఇబ్బందులు రాకుండా నాణ్యతతో పనులు చేపట్టాలన్నారు. జీహెచ్ఎంసీ డీఈ గీత, ఏఈ అబ్దుల్ సలామ్, బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు వినయ్, సాయిచంద్, ఉమేష్, ఆనంద్, దామోదర్, జైసింహ, రాకేష్, ప్రభాకర్, నరేశ్ జగదీష్‌లు పాల్గొన్నారు.

నిర్మాణ వ్యర్థాలను తొలగించండి !

- ఆలయం గేటు ఎదుట నిర్మాణ వ్యర్థాల పారబోత
- పట్టించుకోని సంబంధిత అధికారులు


ఆలయ గేటు వద్ద గృహ నిర్మాణ వ్యర్థాలు ఇలా..

నల్లకుంట: న్యూ నల్లకుంటలోని శ్రీ సీతారామాంజనేయ సరస్వతి ఆలయం (న్యూరామాలయం) సమీపంలోని ఓ ఇంటి యజమాని తన ఇంటికి మరమ్మతులు చేపట్టాడు. అనంతరం నిర్మాణ వ్యర్థాలను తీసుకొచ్చి బాధ్యతారాహిత్యంగా ఆలయం ప్రధాన గేట్‌కు ఓ వైపు కుప్పలుగా పోయించాడు. మరోవైపు చెత్తాచెదారంతో సిమెంట్ బ్యాగులు, చెక్క సామాగ్రిని కుప్పలుగా పోసి వదిలేశాడు. దీంతో వీధి ఇరుకుగా మారడంతో పాటు ఆలయ పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా మారాయి. ఆలయానికి వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వ్యర్థాలను పోసిన వారిపై ఆలయ అధికారులు కూడా ఫిర్యాదు చేయకపోవడం గమనార్హం. ఇప్పటికైనా జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు, పారిశుద్ధ్య విభాగం అధికారులు స్పందించి పేరుకుపోయిన వ్యర్థాలను తొలగింపజేయాలని భక్తులు కోరుతున్నారు. నిర్లక్ష్యంగా వ్యర్థాలను పోసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

ప్రతి ఒక్కరూ సేవాకార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలి

చిక్కడపల్లి: ప్రతి ఒక్కరూ సేవాకార్యక్రమాల్లో భాగస్వామ్యులు కావాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. మంగళవారం గాంధీనగర్ డివిజన్‌లో ఏర్పాటు చేసిన ఉచిత ఆక్యుప్రెషర్, మాగ్నటిక్, వైబ్రేషన్ థెరపి చికిత్స శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సంఘ్ అధ్యక్షులు రాజేష్‌రాంకా, కార్యదర్శులు శ్రీమల్, భరత్‌సింగ్, భరత్‌సింఘ్వీ, రమేష్‌గాంధీ, ముఖేష్‌గాంధీ, విమల్‌బాటిడ్, విజయ్‌మునోత్ వికాస్‌పిలియా, నిర్మల్‌టాటెడ్, అంకేష్‌రాథోడ్, సజ్జన్‌గాంధీ, అశోక్‌పుగ్లియా, మనీష్‌పోఖర్నా, వికాస్, కాంతిలాల్, భరత్, ఆరవింద్, సజ్జయ్, హితేష్‌దాగా, జినేందర్, అన్నరాజ్‌జైన్, మిట్టలాల్, జబ్రీలాల్, నవరతన్, మహావీర్, మనోహర్ తదితరులున్నారు.


వైద్యపరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

బీఆర్ఎస్ నేతకు మాతృవియోగం

ముషీరాబాద్: బీఆర్ఎస్ గ్రేటర్ నాయకులు పరకాల రజనీకాంత్‌గౌడ్ మాతృమూర్తి పరకాల లలితమ్మగౌడ్ (75) మృతి చెందారు. ఆమె గత కొంత కాలంగా అనారోగ్యానికి గురి కావడంతో కేర్ ఆసుపత్రిలో చేర్పించారు. కాగా చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందారు. ఆమె భర్త పరకాల నర్సింగ్‌రావుగౌడ్ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడిగా ఉండి గత కొద్దికాలం క్రితం మృతి చెందారు. ఆమె మరణ వార్త తెలియగానే ఎమ్మెల్యే ముఠాగోపాల్, బీఆర్ఎస్ గ్రేటర్ సీనియర్ నాయకులు ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు, బీఆర్ఎస్ నాయకులు అమరం వినోద్, లింగాల శ్రీకాంత్‌గౌడ్, సయ్యద్ అస్లాం, మోజెస్, అజయ్‌ముదిరాజ్, రాంనగర్ కార్పొరేటర్ కె.రవిచారి, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్. కల్పనాయాదవ్ తదితరులు ఆమె భౌతిక కాయానికి నివాళులర్పించారు. అంత్యక్రియలు పార్శిగుట్ట గౌడ సంఘం శ్మశానవాటికలో నిర్వహించారు.

ప్రజారోగ్యంలో ఆశావర్కర్ల పాత్ర కీలకం


సీనియర్ నర్సు దేవకిని సత్కరిస్తున్న కార్పొరేటర్లు


అంబర్‌పేట: ప్రజారోగ్య పరిరక్షణలో క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే ఆశావర్కర్ల పాత్ర కీలకమని కార్పొరేటర్లు పద్మావెంకట్‌రెడ్డి, విజయ్‌కుమార్‌గౌడ్‌లు తెలిపారు. కొత్తగా నియమితులైన ఆశావర్కర్లకు మంగళవారం బాగ్‌అంబర్‌పేటలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుభాకాంక్షలు చెప్పి వారి సేవలను కొనియాడారు. సేవలందిస్తున్న ప్రభుత్వ నర్సులకు కార్పొరేటర్లు సత్కరించి అభినందించారు. అధికారులు రజిత, జోష్న్స్య, మంగ, శోభా, ఆసుపత్రి వైద్యురాలు హర్షశ్రీ, నర్సులు దేవకి తదితరులున్నారు.

పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలి


పుట్ట పాండురంగయ్యను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ ఎల్.రమణ

కాచిగూడ: పద్మశాలీలు ఆర్థిక, రాజకీయ, విద్య, ఉద్యోగాల్లో రాణించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎల్.రమణ పిలుపునిచ్చారు. చదువుకు వయసుతో నిమిత్తంలేదని, ఎవరైన చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని దీనికి నిదర్శనం పుట్ట పాండురంగయ్య అన్నారు. ఇంజినీర్‌గా పదవీవిరమణ పొంది చదువుపై ఉన్న శ్రద్ధతో ఉస్మానియా యూనివర్సిటీ నుంచి పీహెచ్‌డీలో డాక్టరేట్ డిగ్రీ పట్టాను అందుకోవడం గర్వకారణమన్నారు. అఖిల భారత పద్మశాలీ ఇంజినీర్స్ విభాగ్ సంఘం ఆధ్వర్యంలో నారాయణగూడ పద్మశాలి భవన్‌లో మంగళవారం ఓయూ నుంచి పీహెచ్‌డీలో డాక్టరేట్ అందుకున్న సందర్భంగా పుట్ట పాండురంగయ్యకు అభినందన సత్కార సభ జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ మేయర్ సుధారాణి, అఖిల భారత పద్మశాలీ సంఘం అధ్యక్షుడు కందగట్ల స్వామి, బీసీ కమిషన్ మాజీ చైర్మన్ బీఎస్ రాములు, ప్రొఫెసర్ తాటికొండ వెంకటరాజయ్య, డాక్టర్ రమేష్, వర్కాల కృష్ణ, అంజయ్య, దామోదర్, సత్తయ్య, శ్రీనివాస్, గోవర్ధన్ తదితరులున్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన


పనులను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ముషీరాబాద్: ప్రజల ఇబ్బందులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటికి శాశ్వత పరిష్కారాలు చూపిస్తున్నామని బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు రావుల పాటి మోజెస్ అన్నారు. మంగళవారం జరుగుతున్న పలు అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. డివిజన్‌లో నెలకొన్న సమస్యలకు ఎప్పటికప్పుడు ఎమ్మెల్యే ముఠా గోపాల్ దృష్టికి తీసుకెళ్తున్నామని ఆయన ఆదేశాల మేరకే అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు వెల్లడించారు. వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తగా నాలాల్లో పేరుకుపోయిన మట్టిని తొలగిస్తున్నామన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకుని వాటికి శాశ్వత పరిష్కారాలు చూపిస్తున్నామని వివరించారు. జీహెచ్ఎంసీ అధికారులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రావణ్, ప్రవీణ్‌ముదిరాజ్, గోపిముదిరాజ్ తదితరులున్నారు.